మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు

దుమ్ముగూడెం, నవంబర్ 4: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లక్ష్మీనగరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వంద శాతం రాయితీతో మంజూరైన 8,15,700 చేపపిల్లలను మత్స్యకారులకు సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 37 పంచాయతీల్లో 120 చెరువుల మత్స్యకారులకు అందజేశామన్నారు. ప్రభుత్వం అందించిన చేపపిల్లలను పెంచుకుని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం మండలంలోని రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై తెలుసుకున్నారు. నర్సాపురం పీహెచ్‌సీని సందర్శించి పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యం ఎలా అందుతుందని అడిగి తెలుసుకున్నారు.

పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

పర్ణశాల, నవంబర్ 4: మండలంలోని కే వీరభద్రాపురం, కేశవపట్నం గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. నీటి కాలువను సరిచేసే విధంగా పూడికతీత, కాలువ వెడల్పునకు సంబంధించిన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

రోడ్డు పనులను నిలిపివేసిన రేంజర్ కమల

పర్ణశాల, నవంబర్ 4: దుమ్ముగూడెం మండల అటవీ రేంజ్ పరిధిలో జరుగుతున్న రోడ్డు పనులను నిలిపివేయాలని దుమ్ముగూడెం అటవీశాఖ అధికారి కమల అధికారులు, కాంట్రాక్టర్‌ను సోమవారం ఆదేశించారు. మండలంలోని పర్ణశాల పంచాయతీ గోవిందాపురం నుంచి బక్కచింతలపాడు గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ రోడ్డులో సగభాగం రిజర్వు ఫారెస్టులో ఉండడంతో అప్పటి అటవీశాఖ అధికారులు బీటీ రోడ్డు నిర్మాణానికి అనుమతులు నిరాకరించారు. ఇటీవల ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారని కాంట్రాక్టర్, ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. రోడ్డు పనులను రేంజర్ కమల పరిశీలించిన పనులు నిలిపివేయాలని వారిని ఆదేశించారు. ఈ విషయంపై దుమ్ముగూడెం అటవీ అధికారి కమలను వివరణ కోరగా.. రోడ్డు నిర్మాణానికి అనుమతులు చూపించాలని కోరగా వారి దగ్గర ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పనులను నిలిపివేయాలని చెప్పినట్లు తెలిపారు.

గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలి

పాల్వంచ, నవంబర్ 4: పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ అనుబంధ అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చెల రంగారెడ్డి, గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

14 కేజీల గంజాయి పట్టివేత

ఇల్లెందు రూరల్, నవంబర్ 4: గుట్టుచప్పుడు కాకుండా వాహనంలో తరలిస్తున్న గంజాయిని ఇల్లెందు పోలీసులు పట్టుకున్నారు. సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు మండల పరిధిలోని అన్నారం క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తున్నారు. స్కార్పియో వాహనం అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే కారును తనిఖీ చేయగా 14 కేజీల గంజాయిని గుర్తించారు. ఒరిస్సాకు చెందిన కోమల్ బిశ్వాస్, రమేష్ మొండల్ అనే ఇద్దరిని పట్టుకుని, వాహనాన్ని గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల్ మీర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మణుగూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయుంచుకొని **పుట్టి శిరోమణి**, W/o. పుట్టి వెంకటేశ్వర్లు, **వయస్సు** : 31సం॥లు, **నివాసం:** ఇ.నెం. 8-137, గౌతమిపురం కాలనీ, బూర్గంపహాడ్ గ్రామము, మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి ఇన్సులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు, ఖమ్మం, బూర్గంపహాడ్ సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌతమిపురం, బూర్గంపహాడ్, బూర్గంపహాడ్ గ్రామపంచాయితీ రికార్డులలో నా పేరున నమోదు కాబడిన ఇంటి నెంబరు : 8-137, భూమి స్థలం విస్తీర్ణము : 134.88 చ॥గ॥, **డాక్యుమెంట్ నెం:** 183/2024, ఆర్‌సీసీ బిల్డింగ్ కట్టుబడి విస్తీర్ణము : 511.87 చ॥అ॥ లకు సరిహద్దులు : **తూర్పు:** పెరుమాళ్ళ రాణి గారి ఇల్లు (31'.10"), **పడమర:** గ్రామపంచాయితీ రోడ్డు (30'.10"), **ఉత్తరం:** పుట్టి వెంకట అచ్చయ్య గారి ఇల్లు (41'.00"), **దక్షిణము** : పుట్టి లక్ష్మిగారి ఇల్లు (37'.09").

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★ I **BHUKYA GOBRIA** CHANGED MY NAME AS BHUKYA GOBRIYA, S/O. BHUKYA BHEEKYA, R/o. H.No. 1-124, GOLLAPALLI, BOMMANAPALLI TEKULAPALLI, BK DIST-507123 T.G.

KMM-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

స్త్రీ నిధి రుణాలకు బీమా సౌకర్యం కల్పించాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన శ్రీనిధి రుణాలకు బీమా, ప్రమాద బీమా కల్పించి మహిళలకు భరోసా కల్పించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సీసీలు, ఏపీఎంలు, డీపీఎంలకు శ్రీనిధి రుణాలపై ప్రభుత్వం కల్పిస్తున్న జీవిత బీమా, ప్రమాద బీమాపై అవగాహన కల్పించారు. శ్రీనిధి జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు శ్రీనిధి రుణాలపై బీమా నమోదు, అందుకు కావాల్సిన పత్రాలు, అనుమతులు తదితర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శ్రీనిధి మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలపై బీమా సౌకర్యాన్ని కల్పించడం ఉపయోగకరమని, రుణాలు తీసుకున్న మహిళలు ఏదైనా కారణాల చేత మరణిస్తే ఆ మొత్వాన్ని ప్రభుత్వమే భరిస్తుందని, కుటుంబాలపై ఆర్థిక భారం పడదని అన్నారు. కార్యక్రమంలో ఏడీఆర్‌డీవో నీలయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక సోమవారం పూజలు

కార్తీక మాసం సందర్భంగా తొలి సోమవారం కావడంతో జిల్లా వ్యాప్తంగా శైవ క్షేత్రాలు శివ స్మరణతో మార్మోగాయి. భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించారు. ఆకాశ దీపోత్సవం చేశారు. శైవ క్షేత్రాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. – నెట్‌వర్క్

కొత్తగూడెం టౌన్ : పూజల్లో పాల్గొన్న భక్తులు

జూలూరుపాడు : పాపకొల్లు శివాలయంలో

అశ్వారావుపేట టౌన్: దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పాల్వంచ : పూజల్లో పాల్గొన్న భక్తులు

చుంచుపల్లి : ప్రత్యేక పూజల్లో భక్తులు

ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టాలి

అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న జడ్పీ సీఈవో చంద్రశేఖర్

చండ్రుగొండ, నవంబర్ 4: ఈ నెల ఆరో తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా చేయాలని జడ్పీ సీఈవో, అశ్వారావుపేట నియోజకవర్గ సమగ్ర కుటుంబ సర్వే నోడల్ అధికారి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 58 గ్రామాలు ఉన్నాయని ప్రతి ఇంటింటికి మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సర్వే చేయాలన్నారు. 6, 7, 8 తేదీల్లో ఇంటింటికి వెళ్లి కుటుంబాల నిర్ధారణ చేపడతామని పేర్కొన్నారు. ఎంపీడీవో అశోక్, ఎంఈవో సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ఎల్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 4: ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో చంద్రశేఖర్ ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు.

దుమ్ముగూడెం, నవంబర్ 4: ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేను అధికారులు, సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని తహసీల్దార్ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లక్ష్మీనగరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణలో ఆయన మాట్లాడారు. ఇంటింటికెళ్లి కుటుంబసభ్యుల నుంచి వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో నవీన్‌కుమార్, ఎంపీవో రామకృష్ణ, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

లక్ష్మీపురంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, నవంబర్ 4: మండలంలోని లక్ష్మీపురంలో అనుశ్రీ ఇండస్ట్రీలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం పత్తి క్వింటాకు రూ.7521 మద్దతు ధరగా ప్రకటించిందని, రైతులు పత్తిని సీసీఐ ద్వారా విక్రయించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఏడీఏ తాతారావు, ఏవో శంకర్, ఎంపీడీవో జమలారెడ్డి, సీసీఐ నిర్వాహకులు రామాంజిరెడ్డి, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మహమూద్‌ఖాన్, బాదం రమేశ్‌రెడ్డి, నాగిరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, చల్లా వెంకటనారాయణ, బెల్లంకొండ వాసుదేవరావు, భజన సతీశ్, జగన్నాధం, పత్తి రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

బూర్గంపహాడ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం అందజేశారు. లక్ష్మీపురంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం లబ్దిదారులకు రూ.2.85లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం అంజనాపురంలో ఇటీవల మృతిచెందిన తేజావత్ శ్రీనివాస్‌నాయక్ కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న బానోత్ సుక్కిని పరామర్శించారు.

క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన ఉషారాణి

ఆళ్లపల్లి, నవంబర్ 4: మండలంలోని నడిమిగూడెం గ్రామానికి చెందిన ఉషారాణి ఇటీవల ఖమ్మంలో కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కళాశాలల అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలల(పాల్వంచ)తరపున పాల్గొంది. 1000, 800 మీటర్లు రన్నింగ్‌లో ఉషారాణి ప్రతిభ రెండు బంగారు పతకాలు సాధించింది. ఉషారాణిని పలువురు అభినందించారు.

తుడుందెబ్బ మండల కమిటీ ఎన్నిక

గుండాల, నవంబర్ 4: తుడుందెబ్బ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా గోవింద నర్సింహారావు, మోకాల మహేందర్‌ను ఎన్నుకున్నారు. సోమవారం గుండాలలో వజ్జా ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన తుడుందెబ్బ జిల్లా మహాసభలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు వారిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చింత వెంకటేశ్వర్లు, సభ్యులుగా సత్యం, జోషి కిరణ్, నర్సయ్య, రాంబాబు, రవిని ఎన్నుకున్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం పర్యటిస్తారని క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి వెంకట్రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో వివిధ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

పినపాక, నవంబర్ 4: మండలంలోని గోపాలరావుపేట, జానంపేట గ్రామాల్లో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ వర్మ సోమవారం ప్రారంభించారు. ఏడీఏ తాతారావు, ఏవో వెంకటేశ్వర్లు, సిబ్బంది కాంతారావు, సునీల్ పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

చండ్రుగొండ, నవంబర్ 4: అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ మూడ్ బాలాజీనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. సోమవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సంధ్యరాణికి అందజేశారు.

సమసమాజ స్థాపనకు యువకులు పోరాడాలి

ఇల్లెందు, నవంబర్ 4: సమసమాజ స్థాపనకు విద్యార్థి యువకులు పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి మధు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లెందు పట్టణంలో అయితా ఫంక్షన్ హాల్లో పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ అధ్యక్షతన జరిగిన జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, నీలం రామచంద్రయ్యల స్మారక సభలో ఆయన మాట్లాడారు. శాస్త్రీయ విద్య సాధన, సమసమాజ స్థాపన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

టేకులపల్లి, నవంబర్ 4: అమరుల త్యాగాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు బానోత్ ఊక్లా అన్నారు. మండల కేంద్రంలోని బోడు రోడ్డు నుంచి కాచినపల్లి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం పోరాడుదామని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీరబ్రహ్మచారి అన్నారు. మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద ఆయన జెండా ఆవిష్కరించారు.

గృహజ్యోతి పథకాన్ని పూర్తిస్థాయిలో వర్తింపజేయాలి

పాల్వంచ, నవంబర్ 4: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి జీరో కరెంట్ బిల్ పథకాన్ని అర్హులందరికీ అందేలా చూడాలని బీఆర్ఎస్‌వీ విద్యార్థి విబాగం పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలేరు అఖిల్, మహర్షి, మైబువలీ, నాగూర్ వలీ, రాకేష్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యమకారుల ధర్నా

ధర్నా చేస్తున్న ఉద్యమకారులు

చండ్రుగొండ, నవంబర్ 4: కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మలిదశ ఉద్యకారులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ అక్బర్‌కు అందజేశారు.

మడుగులో పడి వ్యక్తి మృతి

పాల్వంచ రూరల్, నవంబర్ 4: నీటి మడుగులో పడి సోడే సత్యం (45) మృతిచెందిన ఘటన మండలంలోని రాజాపురం (కిన్నెరసాని)లో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సత్యం వ్యవసాయ కూలీ పనులు చేసుకునేవాడు. మద్యం అలవాటు ఉన్న అతడు మద్యానికి డబ్బులు కావాలని ఆదివారం భార్య ఆదిలక్ష్మిని పలుమార్లు అడిగాడు. ఆమె డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించి శుభ కార్యక్రమంలో పాల్గొనేందుకు మణుగూరు వెళ్ళింది. సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన సత్యం తిరిగి రాలేదు. నీటి మడుగులో పడి ఉన్న సత్యాన్ని చుట్టుపక్కల వారు సోమవారం గుర్తించి భార్యకు సమాచారం అందించారు. భార్య ఫిర్యాదుతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బాధిత కుటుంబాలకు రూ.26 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా

మణుగూరు టౌన్, నవంబర్ 4: మణుగూరులోని గ్రేస్ సర్వీస్ సొసైటీ స్కూల్‌లో ఆదివారం ఇద్దరు సెక్యూరిటీ గార్డులు విద్యుదాఘతానికి గురై మృతిచెందారు. దీంతో బాధిత కుటుంబానికి పాఠశాల యాజమాన్యం ఒక్కొక్కరి కుటుంబానికి రూ.26 లక్షలు నష్టపరిహారం ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. అంత్యక్రియలకు రూ.లక్ష అందజేశామని యాజమాన్యం తెలిపింది.

మాలదాసరి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనర్సయ్య

ఇల్లెందు, నవంబర్ 3: మాలదాసరి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పోదురి లక్ష్మీనర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఇల్లెందు పట్టణంలో రాష్ట్ర మాల దాసరి–మాలదాసుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జు సుధాకర్, ప్రధాన కార్యదర్శి దాసరి గురుమూర్తి ఆధ్వర్యంలో ఇల్లెందులో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పోదురి లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వరి, మొక్కజొన్న విత్తనోత్పత్తిపై శిక్షణ

దమ్మపేట రూరల్, నవంబర్ 4: నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసేందుకు దమ్మపేట శివారు మల్లారం రైతు వేదికలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం మూడో రోజు కొనసాగింది. ఈ ప్రాంత రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో అధిక దిగుబుడులు సాధించేందుకు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఝాన్సీరాణి శిక్షణ నిచ్చారు. తొలుత స్వచ్ఛభారత్‌లో భాగంగా రైతు వేదిక, మల్లారం ప్రాథమిక పాఠశాల ఆవరణలను శుభ్రం చేసారు. డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రెడ్డిప్రియ పాల్గొన్నారు.

వందపడకల ఆస్పత్రిలో కంటి వైద్య శిబిరం

మణుగూరు టౌన్, నవంబర్ 4: మణుగూరు వంద పడకల ఆస్పత్రిలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గుండాల, కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన 103 మందికి వైద్యులు కంటి పరీక్షలు చేశారు. వీరిలో 50 మందికి కంటి ఆపరేషన్ల కోసం వైద్యులు నిర్ధారించి రిఫర్ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సునీల్, నరేశ్, గౌరీ ప్రసాద్, ఆప్తాలమిస్టు సంజీవరావు పాల్గొన్నారు.

పట్టణంలోని సిద్దార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో హార్ట్‌ఫుల్ నెస్ మణుగూరు ఆధ్వర్యంలో నేత్రాలయ కంటి వైద్యశాల డాక్టర్ రమేశ్ సహకారంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టండి : ఐటీడీఏ ఏపీవో

భద్రాచలం, నవంబర్ 4 : వివిధ ప్రాంతాల నుంచి వచ్చి గిరిజనులు సమర్పించిన అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్ ఆదేశించారు. భద్రాచలం ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరించేలా చూడాలన్నారు. ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు, పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి రుణాలు, పట్టా భూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థిక సాయం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు సాయం, గురుకులాల్లో సీట్లు, పై చదువులకు ఆర్థిక సాయం తదితరాలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేయించడంతోపాటు రిజిస్టర్‌లో నమోదు చేసి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీపీ రవీంద్రనాథ్, ఎస్‌వో భాస్కరన్, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యాన అధికారి ఉదయ్‌కుమార్, పీవీటీజీ అధికారి మణిధర్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఏపీవో పవర్ ఏఈ మునీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, నవంబర్ 4: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

ముగిసిన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 4: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆనందఖని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అండర్–17 బాలబాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలు స